


# అమృత్ తెలంగాణ
తెలుగు దిన పత్రిక




సంపుటి: 01 సంచిక : 277. ఎడిటర్ : సింగిడి అమృత్ తెలంగాణ సోమవారం.21.07.2025 పేజీలు:4, వెల:రూ.1.00

## అన్నదాతలకు క్షమాపణలు: బీహార్ ఏడీజీ కృష్ణన్



హైదరాబాద్:అమృత్ తెలంగాణ: దేశానికి రైతన్న వెన్నుముక అనే వ్యాఖ్యలు సత్యదూరం కాదు. ప్రపంచానికి అన్నం పెట్టే అన్నదాత వేసధారణను చూసి, తక్కువ అంచనా వేసి కొందరు వారిని అవహేళన చేస్తుంటారు. అలాంటి వారిలో ప్రభుత్వ కొలువుల్లో ఉన్న ఉన్నతాధికారులు ఉండటం సిగ్గు చేటు. అయితే బీజేపీ పాలిత రాష్ట్రమైన బీహార్ లో శాంతిభద్రతలు అదుపు తప్పి పలు రోజులుగా హత్యలు పెరిగిపోతున్నాయి. హతంకులను పట్టుకునే విషయంలో విఫమైన ఆ రాష్ట్ర అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (అడిగి) కుండం కృష్ణన్ సహనం కోల్పోయారు. మార్చి నుంచి మే నెలల మధ్యనే అత్యధిక హత్యలు జరుగుతున్నాయని, దీనికి వ్యవసాయదారులే కారణమని నోరుపారేసుకున్నారు. పనిలేనికాలంలో కాంట్రాక్ట్ కిల్లర్లుగా అవతారమెత్తున్నారని, డబ్బుల కోసం, ఉపాధి కోసం మనుషులను చంపుతున్నారని ఏడీజీ కుండం కృష్ణన్ అన్నారు. ఆయన వ్యాఖ్యలపై అన్నదాతలు, రైతు సంఘాలు, ప్రతిపక్షాలు భగ్గుమన్నాయి. ఏడీజీ వ్యాఖ్యలపై రోజురోజకు విమర్శలు వెల్లువెత్తాయి. ఈక్రమంలో తాజాగా తన వ్యాఖ్యలపై క్షమాపణ కోరుతున్నట్లు ఏడీజీ కుండం కృష్ణన్ ప్రకటించారు. ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఓ వీడియో సందేశం విడుదల చేశారు. రైతులను అవమానించడం తన ఉద్దేశం కాదని, అన్నదాతలంటే తనకు ఎనలేని గౌరవమని, తన మాటలను తప్పుగా ప్రచారం చేశారని రాసుకొచ్చారు. తన మాటలతోవారి మనోభావాలు దెబ్బతింటే..అందుకు క్షమాపణ కోరుతున్నట్లు పోస్టు పెట్టారు. గతంలో పండించిన పంటలకు మద్దతు ధర ప్రకటించాలని, అందుకు మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రత్యేక చట్టం చేయాలని నెలల తరబడి దేశరాజధాని సరిహద్దుల్లో టెంట్లు వేసుకొని మరీ రైతులందరూ ధర్నాలు చేపట్టిన విషయం తెలిసిందే.. దీంతో ఆగ్రహించిన బీజేపీ ప్రభుత్వం..అన్నదాతలపై నిర్భంధకాండలను విధించించి, భద్రతా బలగాలతో అణచివేత చర్యలకు పూనుకుంది. అయితే హిమచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని మండి ఎంపీ స్థానం నుంచి పార్లమెంట్ సభ్యురాలుగా ఎన్నికైన బీజేపీ ప్రతినిధి కంగనా రనౌత్ అన్నదాతల ధర్నాపై అనుచితంగా మాట్లాడారు. వంద, రెండు వందల కోసం రైతులు రోడ్లమీద నిరసనలు చేస్తున్నారని ఆమె ఎద్దేవా చేశారు. దీంతో ఓ రైతు బిడ్డా ఓ ఎయిర్‌పోర్టులో ఎంపీ కంగనాకు తగిన బుద్ధి చెప్పిన విషయం తెలిసిందే.

## తెలంగాణలోని ఆ 3 జిల్లాలకు రూ.100 కోట్లు..




హైదరాబాద్:అమృత్ తెలంగాణ: తెలంగాణలోని మూడు జిల్లాలకు కేంద్రం రూ. 100 కోట్లు విడుదల చేసింది. తీవ్ర వర్షాభావ పరిస్థితులతో అల్లాడుతున్న మహబూబ్‌నగర్, నారాయణపేట, నాగర్‌కర్నూల్ జిల్లాలకు ఈ నిధులు విడుదల చేశారు. 2021-22లో దేశవ్యాప్తంగా నిర్వహించిన సర్వే ఆధారంగా 12 రాష్ట్రాల్లో వర్షాభావ తీవ్రత అధికంగా ఉన్న జిల్లాలను కేంద్రం గుర్తించగా.. తెలంగాణ నుంచి ఈ మూడు జిల్లాలను ఎంపిక చేసింది. ఈ జిల్లాల్లో కరవు నివారణ చర్యల కోసం 15వ ఆర్థిక సంఘం సూచనల మేరకు జాతీయ విపత్తు నివారణ నిధి కింద కేంద్రం రూ.100 కోట్లను కేటాయించింది. ఈ నిధులను ఆయా జిల్లాల్లో వ్యవసాయ ఉత్పత్తి వ్యవస్థ బలోపేతం, పర్యావరణ మద్దతు, గ్రామీణ రైతు కుటుంబాల ఆదాయ భద్రత చర్యలకు వినియోగించాలని నిర్దేశించింది. కేంద్రం కేటాయించిన రూ.100 కోట్లకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం తమ వాటాగా మరో రూ.50 కోట్లు కలిపి, మొత్తం రూ.150.87 కోట్ల వ్యయంతో కరవు నివారణ, అనుసరణ ప్రణాళికను అమలు చేయాలని నిర్ణయించింది. తాజాగా నిధులు విడుదల కావడంతో, రాష్ట్ర ప్రభుత్వం తన వాటాను కలిపి ఈ ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. కేటాయించిన మొత్తం రూ.150.87 కోట్లను వివిధ విభాగాలకు ఈ క్రింది విధంగా వెచ్చిస్తారు. మౌలిక వసతులు, శిక్షణ, సాంకేతిక, అమలు సంస్థల ఖర్చులకు రూ.10 కోట్లు వెచ్చించనున్నారు.

## గీత వృత్తిదారులకు ఉపాధి కల్పించాలి



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: గీత వృత్తిదారులకు ఉపాధి కల్పించి, ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎంవీ రమణ డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గీత కార్మికుల వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లు గీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నాయన్నారు. వీరిని ప్రోత్స హించి ఉపాధి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని చెప్పారు. బడా పెట్టుబడిదారులు తయారు చేస్తున్న లిక్కరు, థమ్సప్, కోకో కోలా లాంటి శీతల పానీయాల వల్ల కల్లు అమ్మకాలు పడిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీసే ఆ పానీయాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు ప్రోత్సహిస్తున్నాయని ప్రశ్నించారు. ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ప్రకృతి పానీయాన్ని అందిస్తున్న లక్షలాదిమంది గీత కార్మికుల జీవనోపాధి పట్ల నిర్లక్ష్యం తగదని హితవు పలికారు. కొంతమంది వ్యాపారులు కల్తీ కల్లును అమ్ముతున్నారనే నెపంతో మొత్తం కల్లు పైనే దుష్ప్రచారం చేయటం తగదని హితవు పలికారు. కల్తీ జరగకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని చెప్పారు. ఆ పేరుతో మొత్తం వృత్తినే దెబ్బతీసే చర్యలు చేపడితే వృత్తిదారులు చూస్తూ ఊరుకోబోరని హెచ్చరించారు. వృత్తిలో ప్రమాదానికి గురైన 710 మందికి ఇవ్వాల్సిన ఎక్స్‌గ్రేషియా రూ.12.96 కోట్లను ఎందుకు విడుదల చేయటం లేదని నిలదీశారు. బాధితులంతా నిరాహార దీక్షలకు పూనుకున్నా.. సర్కారులో చలనం రావటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వృత్తి చేసే వారందరికీ వెంటనే కాటమయ్య రక్షణ కవచాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నందనంలో నీరా, తాటి, ఈత ఉత్పత్తుల కేంద్రం ప్రారంభించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నీరా కేఫ్‌కు టెండర్ వేయటం ద్వారా వచ్చే ఆదాయాన్ని గీత కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలని సూచించారు.

ఇలాంటి డిమాండ్లన్నింటిపై వచ్చే నెల రెండు నుండి 18 వరకు అమరుల యాదిలో సామాజిక చైతన్య యాత్ర రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్నట్టు తెలిపారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వి వెంకట నరసయ్య, ఏలుగురి గోవిందు, బాల్నే వెంకట మల్లయ్య, పామనుగుల్లా అచ్చాలు, కార్యదర్శులు బూడిద గోపి, చౌగోని సీతారాములు, ఎస్ రమేష్‌గౌడ్, బండ కింది అరుణ్, మడ్డి అంజిబాబు, ఆయా జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ నగరంలో భారీ వర్షం




అమృత్ తెలంగాణ: గ్రేటర్ హైదరాబాద్‌లో మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు ఒక్కసారిగా భారీ వర్షం కురిసింది. అలాగే, రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లోనూ వర్షం కురిసింది. హైదరాబాద్ రోడ్లపై వరదలు ముంచెత్తాయి. ఎక్కడికక్కడ ట్రాఫిక్ స్తంభించింది. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పలు ప్రాంతాలల్లో ప్రధాన రహదారులన్నీ చెరువులను తలపించాయి. పాఠశాలలు వదిలే సమయం కావడంతో వర్షం, వరదలతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సికింద్రాబాద్‌తోపాటు పలు ఏరియాల్లోని లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. బోట్ల సహాయంతో స్థానికులను అధికారులు రక్షించారు. మాదాపూర్ నెక్టార్ గార్డెన్ వద్ద వరద నీరు ఉధృతంగా ప్రవహించింది. మలక్‌పేట్, మూసారంబాగ్‌తోపాటు టోలిచౌకి నానల్ నగర్ జంక్షన్ వద్ద నాలా పొంగిపొర్లింది. ఐటీ కారిడార్‌లో భారీ వర్షంతో ట్రాఫిక్ జామ్ అయింది. మెర్క్యూరీ హౌటల్ వద్ద ఓ కారుపై చెట్టు కూలిపోయింది. ఈ ప్రమాదం నుంచి ఇద్దరు మహిళలు సురక్షితంగా బయటపడ్డారు. నాచారంలో భారీ వరదకు ఆటో కొట్టుకుపోయింది. పీవీ ఎక్స్‌ప్రెస్ భారీగా ట్రాఫిక్ జామైంది. భారీ వర్షాలతో అప్రమత్తమైన మాన్‌సూన్, డీఆర్‌ఎఫ్ బృందాలు సహాయక చర్యలో పాల్గొన్నాయి. సికింద్రాబాద్‌లోని పైగాకాలనీ నీట మునగడంతో హైడ్రా, అగ్నిమాపక బృందాలు కాలనీ వాసులను రక్షించాయి. ఓ కార్ల షోరూమ్‌లో నీరు చేరడంతో 30 మంది కార్మికులను పడవల సాయంతో రక్షించారు.

## దారుణ ఘటన..ఏఎస్ఐని చంపిన ప్రియుడు

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: ఆమె అసిస్టెంట్ సబ్ ఇన్ స్పెక్టర్, అతడేమో సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్.. నాలుగు సంవత్సరాలుగా సహజీవనం చేస్తున్నారు. కొంతకాలంగా ఇద్దరి మధ్య గొడవలు జరుగుతుండగా శుక్రవారం రాత్రి ఆగ్రహం పట్టలేక ప్రియుడు ఆమె గొంతుకోసి చంపేశాడు. శనివారం ఉదయం ఆమె పనిచేస్తున్న పోలీస్ స్టేషన్ కే వెళ్లి లొంగిపోయాడు. గుజరాత్ లోని కచ్ లో జరిగిన ఈ దారుణం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అంజార్ పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న అరుణాబెన్ సతుభాయ్ జాదవ్ కు 2021లో సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్ దిలీప్ డాంగ్చియాతో ఇన్ స్టాలో పరిచయం ఏర్పడింది. అదికాస్తా ప్రేమగా మారడంతో ఇద్దరూ సహజీవనం చేస్తున్నారు. త్వరలో వివాహం చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. దిలీప్ డాంగ్చియా ప్రస్తుతం మణిపూర్‌లో విధులు నిర్వర్తిస్తున్నాడు. ఇటీవల వీరిమధ్య గొడవలు జరుగుతున్నాయని ఇరుగుపొరుగు వారు చెప్పారు.

## దేశానికి జాతీయ భాష అవసరం లేదు: కేటీఆర్



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: భారతదేశానికి జాతీయ భాష అవసరం లేదని, హిందీని తమపై రుద్దకూడదని కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశవ్యాప్తంగా హాట్‌టాపిక్‌గా మారిన హిందీ భాషా అంశంపై ఆయన మాట్లాడారు. జైపూర్‌లో జరిగిన టాక్ జర్నలిజం 2025లో భాగంగా జరిగిన చర్చలో భాష విషయంలో గట్టి వ్యాఖ్యలు చేశారు. ఈ సమావేశంలో కేటీఆర్, విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా ఓ విద్యార్థి జాతీయ భాష గురించి అడగగా హిందీ జాతీయ భాష కాదని, భారతదేశంలో అనేక అధికారిక భాషలు ఉన్నాయని కేటీఆర్ అన్నారు. "ఏభాష అయినా భావవ్యక్తీకరణకు ఓ సాధనం మాత్రమే. అది ఒక సాంస్కృతిక చిహ్నం. భారత్ లో 20 అధికారిక భాషలు, 300 అనధికార భాషలు ఉన్నాయి. హిందీ మాట్లాడేవారు ఎక్కువ ఉన్నారని హిందీ భాషను మా మీద రుద్దుతామంటే కుదరదు. తెలుగు భాషను జాతీయ భాషగా చేయాలని ప్రతిపాదిస్తే మిగతా ప్రాంతాల వారు ఒప్పుకుంటారా?

70-80 ఏళ్ళు దేశం బాగుంటే, మళ్లీ జాతీయ భాష ఎందుకు?" అని ప్రశ్నించారు. హిందీ భాషకు బడ్జెట్‌లో రూ. 50 కోట్లు కేటాయించి, తెలుగు, బెంగాలీ భాషలకు ఎందుకు నిధులు ఇవ్వలేదని కేటీఆర్ ప్రశ్నించారు. ఇతర రాష్ట్రాల ప్రజలపై తెలుగును రుద్దనప్పుడు హిందీని తమపై ఎందుకు రుద్దుతున్నారని ఆయన నిలదీశారు. దేశంలో అత్యధికంగా మాట్లాడే భాష హిందీ అయినప్పటికీ, హిందీ నేర్చుకోవాలా వద్దా అనేది ప్రజలకే వదిలేయాలని, దానిని వారిపై బలవంతంగా రుద్దకూడదని ఆయన అన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌దే విజయం




హైదరాబాద్ : జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి త్వరలో జరగనున్న ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలుస్తారని తెలిపారు. రాష్ట్రంలో ఏ ఎన్నిక వచ్చినా బీఆర్ఎస్ పార్టీకి ఉనికి ఉండబోదని చెప్పారు. శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో జూబ్లీహిల్స్ నుంచి గతంలో పోటీ చేసిన మురళిగౌడ్, మాజీ కార్పొరేటర్ సంజరుకుమార్‌గౌడ్‌తో పాటు పలువురు మహేశ్‌కుమార్ సమక్షంలో కాంగ్రెస్ గూటికి చేరారు. ఆయన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మహేశ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై కేసీఆర్, కేటీఆర్, కవిత దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. బనకచర్ల విషయంలో మాజీ మంత్రి హరీశ్‌రావు పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌ను ప్రపంచ పటంలో ఉంచేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్రంగా కృషి చేస్తున్నారని చెప్పారు. ప్రజల ఆకాంక్షల మేరకే ప్రజాపాలన కొనసాగుతున్నదని తెలిపారు. అందుకే ఇతర పార్టీలకు చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజాపాలనకు ఆకర్షితులైన చాలా మంది నేతలు కాంగ్రెస్‌లో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని తెలిపారు.

## నేను దళితుడినని తెలిసిన తర్వాత సినిమా అవకాశాలు తగ్గాయి: బాబు మోహన్




హైదరాబాద్: అమృత్ తెలంగాణ: నటుడు, మాజీ మంత్రి బాబు మోహన్ సినీ పరిశ్రమలో తన అనుభవాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను దళితుడినని తెలిసిన తర్వాతే తనకు సినిమా అవకాశాలు గణనీయంగా తగ్గిపోయాయని ఆయన వెల్లడించారు. ఈ వ్యాఖ్యలు సినీ వర్గాల్లో, సామాజిక వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. మోహన్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. నటుడిగా, హాస్య నటుడిగా, విలన్‌గా, సహాయ నటుడిగా ఇలా వందల సినిమాల్లో నటించాడు. ఈ తర్వాత రాజకీయల్లో ప్రవేశించి ఎమ్మెల్యేగా, మంత్రిగా తనదైన ముద్ర వేశారు. అయితే ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న బాబు మోహన్ సినీ పరిశ్రమలో కుల వివక్ష ఉందని సంచలన వ్యాఖ్యలు చేశాడు. నేను దళితుడినని చాలా మందికి తెలియదు. ఈ విషయం నేను కూడా ఎప్పుడు బయటపెట్టలేదు. కానీ ఎప్పుడైతే నేను రాజకీయల్లోకి ప్రవేశించిన తర్వాత నా కులం బయటపడిందో అప్పటినుంచి బాబు మోహన్ దళితుడా అంటూ కామెంట్లు వినిపించేవి. ఇదే కారణంతో నాకు వచ్చే సినిమా ఆఫర్లు తగ్గిపోయాయి. నన్ను దూరం పెట్టడం మొదలుపెట్టారు. సినీ పరిశ్రమలో ప్రతిభకు బదులు కులానికే ప్రాధాన్యత ఉంటుందని

## వరంగల్ లో క్రికెట్ స్టేడియం.. సీఎంను కోరిన ఎమ్మెల్యేలు



హైదరాబాద్: అమృత్ తెలంగాణ: వరంగల్ జిల్లాలో ఆధునిక క్రికెట్ స్టేడియం నిర్మాణం కోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన జిల్లా ఎమ్మెల్యేలు విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి కోసం జరిగిన సమావేశంలో యంగ్ స్పోర్ట్స్ స్కూల్ స్థాపనతో పాటు స్టేడియం అంశంపై ప్రధానంగా చర్చించారు. ఈ మేరకు సీఎంకు వినతిపత్రం సమర్పించారు. అందుకు సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ.. జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, క్రీడా మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే, విదేశీ పెట్టుబడులను ఆకర్షించినందుకు ఎమ్మెల్యేలు సీఎంకు శుభాకాంక్షలు తెలిపారు.

## జొన్న పంటకు సంబంధించి రైతుల ఖాతాలో మొత్తం డబ్బులు జమ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ అదిలాబాద్ జిల్లాలోని మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో, జొన్న పంటను ప్రభుత్వ మద్దతు ధర (రూ. 3371/- క్వింటాళ్ళకు)కు అమ్మిన రైతులకు ముఖ్యమైన సమాచారం: ప్రభుత్వం నుండి మార్క్‌ఫెడ్ ప్రధాన కార్యాలయం ద్వారా, జిల్లాలో కొనుగోలు చేసిన జొన్నల మొత్తానికి గాను ఇప్పటివరకు రూ. 188.83 కోట్లు విడుదలయ్యాయి. ఈ మొత్తం, జిల్లాలో జొన్నలు అమ్మిన 19285 మంది రైతులకు 19.07.2025 నాటికి విడతల వారీగా రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా RTGS / NEFT ద్వారా జమ చేయబడినది. ఈ విషయాన్ని జిల్లా రైతులందరూ గమనించగలరని జిల్లా పాలనాధికారి ఒక ప్రకటనలో తెలిపారు

## RDO తిరుకోవెల వినోద్ కుమార్ కు ఘనంగ వీడ్కోలు



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : వృత్తినే దైవంగా భావించి తన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించి అందరి మన్ననలు పొంది బదిలీ పై వెళు తున్న తిరుకోవెల వినోద్ కుమార్ , రాజస్వ మండలాధికారి, అదిలాబాద్ ను కలెక్టర్, రెవెన్యు అధికారులు ఘనంగ వీడ్కోలు పలికారు. శనివారం రాత్రి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సన్మాన సభ లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, సబ్ కలెక్టర్ యువరాజ్, ట్రైనీ కలెక్టర్ సలోని చాబ్ర , తహసీల్దార్లు, రెవెన్యు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ వారి భావి జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. RDO గా బాధ్యతలు చేపట్టిన ప్రవంతి

## బోనాల పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

### బోనాల పండుగ సందర్భంగా ప్రజావాణి రద్దు



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : సోమవారం బోనాలు పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ పండుగను భక్తి శ్రద్ధలతో, ఆనందంగా బోనాల పండుగను జరుపుకోవాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా బోనాల పండుగను పురస్కరించుకుని ఈ నెల 21 సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి కలెక్టరేట్ కు రాకూడదని అన్నారు.. తదుపరి ప్రజావాణి కార్యక్రమాన్ని రాబోయే సోమవారం (జూలై 28 న) యథావిధిగా నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

## పాఠశాలలో ఘనంగా బోనాలు..




బజార్ హాత్నూర్: అమృత్ తెలంగాణ: మండల కేంద్రంలోని కురుక్షేత్ర పాఠశాలలో బోనాల పండుగను శనివారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థినిలు, మహిళా ఉపాధ్యాయులు నెత్తిన బోనమేత్తుకొని సంప్రదాయ దుస్తులను ధరించి బోనాల పాటలపైన నృత్యాలు చేశారు. పాఠశాల ఆవరణలో రంగురంగుల ముగ్గులు వేశారు.

## బోనాల పండుగ సందర్భంగా ప్రజావాణి రద్దు - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



జిల్లా పాలన అధికారి అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : బోనాల పండుగను పురస్కరించుకుని ప్రభుత్వ అధికారులకు ప్రకటించిన సెలవు నేపథ్యంలో, ఈ నెల 21వ తేదీ సోమవారం కలెక్టరేట్‌లో జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఆమె కోరారు. తదుపరి ప్రజావాణి కార్యక్రమాన్ని రాబోయే సోమవారం (జూలై 28న) యథాతథంగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు

## చిలుకూరి రామచంద్రారెడ్డి ద్వితీయ వర్ధంతి కార్యక్రమం




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ చిలుకూరి రామచంద్రారెడ్డిలి ద్వితీయ వర్ధంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది జిల్లా ప్రజానీకానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ ఆయన హయాంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో జరిగిన అభివృద్ధి పనులు సంక్షేమ పథకాల వాటి గురించి ప్రతి ఒక్కరు స్మరించుకుంటూ గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు లిమాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవ రెడ్డి ,మాజీ పీ సి సి జనరల్ సెక్రెటరీ గంద్రత్ సుజాత ఆశన్న,మాజీ డి సి సి అధ్యక్షులు సాజిద్ ఖాన్,సీనియర్ నాయకులు, చిలుకూరి లక్ష్మా రెడ్డి, ఓబీసీ జిల్లా ఛైర్మెన్ (తాజా మాజీ కౌన్సిలర్) అంబకంటి అశోక్, సేవాదళ్ అధ్యక్షులు మోతిరామ్,మాజీ మండల అధ్యక్షులు సంజయ్ దూబే,మాజీ టౌన్ అధ్యక్షుడు వసీం ఉద్దీన్, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు నాహిద్, మాజీ సర్పంచ్ ఫైజుల్లా, మాజీ జడ్పీటీసీ రాందాస్,Sc సెల్ ,st సెల్,bc, సెల్ ,మైనార్టీ సెల్,ఆయన అభిమానులు మరియు శ్రేయోభిలాషులు ,కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## చిలుకూరి రామచంద్రారెడ్డి ద్వితీయ వర్ధంతి కి విచ్చేసిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ మాజీ జెడ్పిటిసి సభ్యులు మల్లెపూల నరసయ్య




నూతన గ్రంథాలయ చైర్మన్ సన్మానిస్తున్న దృశ్యం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ చిలుకూరి రామచంద్రారెడ్డి ద్వితీయ వర్ధంతి కి విచ్చేసిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ మాజీ జెడ్పిటిసి సభ్యులు మల్లెపూల నరసయ్య చైర్మన్ పదవిని స్వీకరించిన మొదటిసారిగా విచ్చేయడంతో ఆత్మీయంగా సన్మానించడం జరిగింది ఇందులో కాంగ్రెస్ నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవ రెడ్డి ,మాజీ డిసిసి అధ్యక్షులు సాజిద్ ఖాన్, ఓబీసీ జిల్లా చైర్మెన్ అంబకంటి అశోక్ తో పాటు కాంగ్రెస్ నాయకులు మండల అధ్యక్షులు సంజయ్ దుబే,రామ్ రెడ్డి, దత్తు, పాల్గొన్నారు

## షుగర్ ఫ్యాక్టరీ తెరవడం లేదని నిరసనగా బీజేపీ పాదయాత్ర



మల్లాపూర్ అమృత్ తెలంగాణ జూలై 20 ,గత ప్రభుత్వాలు అధికారంలోకి రాగానే అప్పటి టిఆర్ఎస్ ఎమ్మెల్యే చక్కెర ఫ్యాక్టరీ పున: ప్రారంభించకుంటే ఇక్కడే ఉరి వేసుకుంటా అన్నాడని ,నేటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చిన 30 రోజుల్లోనే చక్కెర ఫ్యాక్టరీ ని తిరిగి ప్రారంభిస్తానని ఇచ్చిన ఇరు పార్టీల నాయకుల తుంగలో తొక్కి పది సంవత్సరాలు టిఆర్ఎస్ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం చెరుకు రైతులను మోసం దగా చేస్తూనే ఉన్నాయి దీనికి నిరసనగా భారతీయ జనతా పార్టీ మండల స్థాయిలో మల్లాపూర్ లోని కనక సోమేశ్వర కొండ నుండి చక్కెరఫ్యాక్టరీ వరకు ఇరు పార్టీలపై నిరసన తెలుపుతూ పాదయాత్ర చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్రీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి గారు జగిత్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు మరియు మల్లాపూర్ మండల బిజెపి అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి గారు పాల్గొన్నారు అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ చక్కెర ఫ్యాక్టరీ తిరిగి ప్రారంభించడానికి ప్రభుత్వంతో ఇంతవరకైనా పోరాడుతాం చక్కెర ఫ్యాక్టరీని తిరిగి పున ప్రారంభిస్తామని తెలిపారు.

## వైభవంగా ఆషాఢ మాసం బోనాల జాతర

అఖిల గాండ్ల తెలికుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక శోభాయాత్ర లో అదేవిధంగా సంజయ్ నగర్ లో నిర్వహించిన బోనాల పండుగలో పాల్గొన్నా.

ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆకట్టుకున్న మహంకాళి..

పోతరాజుల విన్యాసం. తెలంగాణ సంస్కృతికి బోనాలే నిదర్శనం అన్న ఎమ్మెల్యే పాయల్ శంకర్



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక నిలిచే ఆషాఢ మాసం బోనాల జాతర ఉత్సవాలు జిల్లా వ్యాప్తంగా వైభవంగా సాగుతున్నాయి. జిల్లా కేంద్రంలో అఖిల గాండ్ల తెలికుల సంఘం ఆధ్వర్యంలో సామూహిక బోనాల శోభాయాత్రను ఉత్సాహంగా నిర్వహించారు. స్థానిక మార్వాడి ధర్మశాల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో బోనాలు జాతర కు ఎమ్మెల్యే పాయల్ శంకర్ హాజరయ్యారు. ముందుగా గాండ్ల కులస్థులతో కలిసి బోనాల కుండలకు ప్రత్యేక పూజలు చేసి, బోనం కుండను తలపై ఎత్తుకొని శోభయాత్రలో పాల్గొన్నారు. బోనాల జాతర సందర్భంగా మహంకాళి అమ్మవారు, పోతరాజులు, పెద్దపులి వేషధారణలో చేపట్టిన విన్యాసాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. మార్వాడి ధర్మశాల నుండి పట్టణ పురవీధుల గుండా అశోక్ రోడ్ లోని పెద్ద పోచమ్మ వరకు శోభాయాత్ర ఉత్సాహంగా సాగింది. అనంతరం మహిళలు అమ్మవారికి బోనాలను సమర్పించి, మొక్కలను తీర్చుకున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ... మన తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బోనాలు పండగ నిలవెత్తు నిదర్శనంగా నిలుస్తాయని అన్నారు. అమ్మవారి దయతో పాడి పంటలు సమృద్ధిగా పండి, పిల్లపాలలు గొడ్డుగోజ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గాండ్ల కుల సంఘం నాయకులు, కులస్తులు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన సీఆర్ఆర్

### - తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి



నివాళులు అర్పిస్తున్న సి ఆర్ ఆర్ అభిమానులు



మీడియాతో మాట్లాడుతున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ మాజీ మంత్రివర్యులు, ఆదిలాబాద్ జిల్లా ప్రజలు మరిచిపోలేని మహానేత దివంగత చిలుకూరి రామచంద్రా రెడ్డి ద్వితీయ వర్ధంతి కార్యక్రమాన్ని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి నివాసంలో నిర్వహించారు. బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు సీఆర్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారు చేసిన సేవలను కొనియాడుతూ జోహార్ సీఆర్ఆర్ అంటూ నినాదాలు చేసారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ తన జీవితం మొత్తం ప్రజా సేవకే అంకితం చేసి, తన చివరి క్షణం వరకు ఆదిలాబాద్ ప్రజల బాగోగులకోసమే పనిచేసిన వ్యక్తి సీఆర్ఆర్ అని అన్నారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన తన రాజకీయ ప్రస్థానంలో ఎంతో మంది నాయకులని క్రమశిక్షణ కలిగిన పార్టీ నాయకులను తయారుచేసిన ఆయనకు సదా రుణపడి ఉ ంటామని అన్నారు. తన హయాంలో ఎన్నో సాగునీటి ప్రాజక్టులు, అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, ఆ మహానేత మనమధ్య లేకున్నా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా మిగిలిపోతారని అన్నారు. వారు చూపిన మార్గంలో నడుస్తూ ప్రతీ ఒక్కరు వారి ఆశయసాధనకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మావల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, సిరికొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ ఇమామ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల నాగరాజు, మాజీ వైస్ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి, మైనారిటీ టౌన్ వైస్ అధ్యక్షులు sk అలీం, NSUI మండల అధ్యక్షులు మరసకోల గౌతమ్, సీనియర్ నాయకులు నలిమేల నవీన్ రెడ్డి, కుదురుపాక సురేష్, బండి చారి, విజయ్, మాధవ్ సమీ ఉల్లాఖాన్ , ఆఫ్సార్ ఖాన్, మాధవ్ పటేల్, MD ఆఫ్సర్, షేక్ రహీమ్, అజీజ్ , మహేందర్, బాలకృష్ణ, వెంకటేష్, రెండ్ల రాజన్న, లస్మన్న, నవీన్, దినేష్, అక్షయ్, దత్తు, అన్నం సంటేన్న, ఫెరోజ్ ఖాన్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

## మందకృష్ణ అదిలాబాద్ జిల్లాకు రాక వికలాంగుల,చేయూత పెన్షన్ల సన్నాహక గర్జన సభ కు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ వస్తున్నందున జయప్రదం చేద్దాం



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక న్యూ అంబేద్కర్ భవన్ ఎదుట వికలాంగుల హక్కుల పోరాట సమితి (విహెచ్పిఎస్) జిల్లా అధ్యక్షులు కల్లేపల్లి ప్రేమ్ రాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో,, ఆయన మాట్లాడుతూ ఆగస్టు 13న హైదరాబాదులో తలపెట్టిన వికలాంగుల చేయూత పెన్షన్ దారుల గర్జన సభ జయప్రదం చేయడం కోసం ఈ ఒక సన్నాహక సభకు ఈనెల 26న జిల్లా కేంద్రానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా వస్తున్నారు,, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో వికలాంగులకు వృద్ధులకు వితంతువులకు ఒంటరి మహిళలకు బీడీ, నేత,గీత ఆ హెచ్ఐవి బాధ్యతలు కండరాల క్షీణిత తో బాధపడుతున్న వారితోపాటు చేయూత పెన్షన్దారులందరికీ పెన్షన్లు పెంపు చేస్తామని స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్లను ఇస్తామని మాట ఇచ్చి 18 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు ఏమాత్రం పట్టించుకోకపోవడం బాధాకరం ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకునే విధంగా మనమంతా ఐక్యమత్యంతో మన 25 డిమాండ్ లో పరిష్కరించేంతవరకు పోరాటాన్ని మందకృష్ణ మాదిగ నేతృత్వంలో కొనసాగిద్దామని సందర్భంగా కోరుతున్నాం కావున జిల్లా వ్యాప్తంగా ఉన్న వికలాంగుల తో పాటు చేయూత పెన్షన్ దారులు అందరు 26వ తేదీన పెద్ద ఎత్తున సన్నాహక సభకు వచ్చి జయప్రదం చేయాల్సిందిగా ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి తెలియజేస్తున్నాము,, ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ, ఎం ఈ ఎఫ్ నాయకులు ఆశన్న, విహెచ్పిఎస్ నాయకులు, నాందేవ్, గాగ్రే అనిత, షేక్ షాకీర్, అంజద్ ఖాన్, విలాస్, సట్ల భోజన్న, విట్టల్, శశి రావు, సుధాం, సంతోష్, తదితరులు పాల్గొన్నారు..

# ముగ్గురు దొంగల ముఠా అరెస్టు, రిమాండ్ - మావల సీఐ కర్ర స్వామి

**తాళం వేసిన ఇళ్లే టార్గెట్ గా దొంగతనాలు చేస్తున్న దొంగలు.**
**నాలుగు లక్షల నగదు, మూడు మొబైల్ ఫోన్స్ స్వాధీనం.**
**వీరిపై మావల పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదు కేసులు నమోదు.**
**దొంగతనాలు అరికట్టేందుకు మరింత అప్రమత్తతతో పోలీసు విధులు.**







అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ మవలా పోలీసులు ఇళ్ల నందు దొంగతనాలకు సంబంధించిన కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, దొంగిలించిన వాటిలో రూ. 4 లక్షల నగదు మరియు ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. మావల సీఐ కర్ర స్వామి తెలిపిన వివరాల ప్రకారం. ప్రధాన కేసు (క్రైం నం: 360/2024, సెక్షన్ 457, 380 ఐపీసీ) డిసెంబర్ 6, 2024 రాత్రి 8:00 గంటల నుంచి డిసెంబర్ 10, 2024 ఉదయం 4:00 గంటల మధ్య సప్తగిరి కాలనీ, ఆదిలాబాద్ లో నివసిస్తున్న తహసిల్దార్ దుర్వా లక్ష్మణ్ నివాసంలో దొంగతనం జరిగింది. కేసులో దొంగిలించబడిన వస్తువులలో బంగారం, వెండితో పాటు రూ.50,000 నగదు ఉండగా, మొత్తం ఆస్తి విలువ రూ. 3,63,000గా అంచనా వేయబడింది.

అరెస్టైన నిందితులు:

A1) శిండే రాజా S/o సాహెబ్ రావు, వయసు: 26, వృత్తి: మిస్త్రి, R/o శాంతినగర్, ఉట్నూర్

A2) షేక్ అమీర్ హుస్సేన్ S/o బషీర్, వయసు: 29, వృత్తి: డ్రైవర్, R/o బోయవాడ, ఉట్నూర్

A3) ఎరలే గోపి అలియాస్ గోపాల్ S/o అశోక్, వయసు: 27, వృత్తి: వ్యవసాయం, R/o తడిహడప్నూర్, నార్నూర్ మండలం

వారిని విచారించగా, నిందితులు సప్తగిరి కాలనీ ఇంటి దొంగతనంతో పాటు ఆదిలాబాద్ జిల్లాలో జరిగిన మరికొన్ని కేసుల్లో కూడా తమ ప్రమేయాన్ని ఒప్పుకున్నారు. దొంగిలించిన బంగారం, వెండిని మహారాష్ట్ర నాందేడ్ లో అమ్మినట్లు వెల్లడించారు.

స్వాధీనం చేసిన వస్తువులు:

A1 నుండి: రూ.3,60,000 నగదు, వివో స్మార్ట్ ఫోన్

A2 నుండి: రూ.20,000 నగదు, ఓప్పో స్మార్ట్ ఫోన్

A3 నుండి: రూ.20,000 నగదు, వివో స్మార్ట్ ఫోన్

నిందితుల క్రిమినల్ చరిత్ర:

A1, A2 గతంలోనూ అనేక ఇంటి దొంగతనాల కేసుల్లో పాల్గొన్న పరిపాటి నేరగాళ్లు:

Cr. No. 321/2024, 11/2025, 134/2025, 181/2025 మవలా పోలీస్ స్టేషన్

Cr. No. 253/2024 -% ఉట్నూర్ పోలీస్ స్టేషన్

A3 కూడా Cr. No. 360/2024 మరియు Cr. 11/2025 కేసుల్లో ప్రమేయం ఉన్నాడు.

అరెస్టైన నిందితులను ఆదిలాబాద్ ఫస్ట్ క్లాస్ న్యాయమూర్తి పీఆర్సీ ఎదుట హాజరుపరిచి 15 రోజుల న్యాయ హిరాసత్ కోరుతూ రిమాండ్‌కు పంపించారు.

ఈ అరెస్టులతో జిల్లాలో ఇళ్లలో జరిగే దొంగతనాలను అరికట్టడం జరుగుతుందని తెలిపారు.

# గంజాయి విక్రయ దారు అరెస్టు - రూరల్ సీఐ కె ఫణిదర్

**గంజాయి సేవించిన, వర్తకం చేసిన, కలిగి ఉన్న, రవాణా చేసిన, పండించిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవు.**
**ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు, నిందితుని అరెస్ట్.**
**నిందితుని వద్దనుండి గంజాయి మరియు ఒక సెల్ఫోన్ స్వాధీనం.**




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్

నిందితుని వివరాలు.

మీసాల అజయ్ (24) s/o చంద్రశేఖర్, హమాలివాడ ఇంద్రానగర్ ఆదిలాబాద్. ఆదిలాబాద్ రూరల్ సీఐ కే ఫణిధర్ తెలిపిన వివరాల ప్రకారం ఆదిలాబాద్ పట్టణంలోని ఇందిరానగర్ హమాలివాడ చెందిన నిందితుడు మీసాల శేఖర్ గత కొద్ది కాలంగా డబ్బులపై అత్యాశతో మహారాష్ట్ర నుండి గంజాయిని తీసుకువచ్చి చిన్న చిన్న ప్యాకెట్లుగా చేసి ప్రజలకు బానిసగా చేస్తూ అమ్ముతున్నట్లుగా సమాచారం మేరకు అతనిని పట్టుకోగా అతని వద్ద ఒక గంజాయి ప్యాకెట్ లభించిందని అతనిని ఈరోజు అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. ఇతనిపై ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి, విచరించగా ఇతనికి గత కొన్ని రోజుల క్రితం మహారాష్ట్రకు చెందిన నాందేడ్ విజ్జు అనే వ్యక్తి నుండి 400 గ్రాముల గంజాయిని 5000 రూపాయలకు కొనుగోలు చేసినట్టు దానితో ఇక్కడ వ్యాపారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇతని వద్ద ఈరోజు ఐదు గ్రాముల కు చెందిన ఒక ప్యాకెట్ లభించిందని తెలిపారు. ఇతని గౌరవ న్యాయమూర్తి ముందు హాజరు పరిచయం జరిగిందని తెలిపారు. ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి విచారించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై వి విష్ణువర్ధన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొడుకు పై తండ్రి ఫిర్యాదు, తండ్రిని చంపేస్తానని బెదిరించిన కొడుకు - టూ టౌన్ ఇన్స్పెక్టర్ సిహెచ్ కరుణాకర్ రావు.

**టూ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు**
**అడ్డు వచ్చిన తల్లితో కూడా వివాదం.**
**తండ్రిని కొట్టి చంపేస్తానన్న నిందితుని పై తండ్రి ఫిర్యాదుతో కేసు నమోదు.**




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్

నిందితుని వివరాలు

చిలకల ప్రణీత్ (25) ఏ సిద్దు s/o శ్రీనివాస్, ఇంద్రానగర్ ఆదిలాబాద్. ఆదిలాబాద్ టు టౌన్ ఇన్స్పెక్టర్ సిహెచ్ కరుణాకర్ రావు తెలిపిన వివరాల ప్రకారం, శనివారం అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో ఇంద్రానగర్ నందు నివసిస్తున్న నిందితుడు చిలకల ప్రణీత్ ఏ సిద్దు అనే వ్యక్తి తండ్రి శ్రీనివాస్ తో గొడవకు దిగి తనని చేతులతో కొట్టినాడని తండ్రి ఫిర్యాదుతో ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయిందని తెలిపారు. వివరాలలో కొడుకు ప్రణీత్ ఏ సిద్దు తండ్రి శ్రీనివాస్ తో గొడవకు దిగి, చేతులతో కొట్టి, అక్కడ ఉన్న పెద్ద అద్దం ముక్కను కింద పడేసి దానితో చంపేస్తానని బెదిరించినాడని, దానితోపాటు అడ్డువచ్చిన తన తల్లి పై కూడా బెదిరించినాడని తండ్రి ఫిర్యాదుతో ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయిందని తెలిపారు. అర్ధరాత్రి తండ్రికి ఇచ్చిన ఫిర్యాదుతో నిందితునిపై కేసు నమోదు అయి విచారణ జరుగుతుందని తెలిపారు.

# తలమడుగు మండలం మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సన్మానం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ తలమడుగు మండల మాల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఇటీవల జిల్లా అధికారులచే నియమితులైన డివిఎంసి మెంబర్ గా ఐండ్ల శశికాంత్ మరియు బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు నక్క ధనంజయ మరియు కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షునిగా చెన్నాల సాయి కిరణ్ శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన అంబేద్కర్ సంఘాల ఐక్య పోరాట సమితి జిల్లా అధ్యక్షులు అల్లూరి భూమన్న మాట్లాడుతూ జిల్లాస్థాయి పదవులు అదేవిధంగా మండల స్థాయి పార్టీ పదవులు వచ్చినటువంటి ఇరువురిని అభినందిస్తూ వారికి శుభాకాంక్షలు తెలపడం జరిగిది మరింత బాధ్యతలు పెరిగిన మీరు బాధ్యతయుతంగా జనాలకి అందుబాటులో ఉంటూ మీయొక్క సేవలను నిత్యం జనాలకి అంకితం చేసే విధంగా మీ యొక్క కార్యచరణ సాగాలని వారిని కోరారు. కార్యక్రమానికి విచ్చేసిన మండల మరియు పలు గ్రామ కమిటీ కార్యవర్గ సభ్యులు ఐండ్ల శశికాంత్ అదేవిధంగా నక్క ధనంజయ మరియు చెన్నల సాయి కిరణ్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు తలమడుగు మండల అధ్యక్షులు గూకుంటి క్రాంతి కుమార్ ప్రధాన కార్యదర్శి నిమ్మల గజానంద్ కోశాధికారి మగిడి ప్రకాష్ ముఖ్య సలహాదారులు గడుగు పోచ్చన్న , నేతుల గంగన్న , బాతురి నరసింహులు ముత్యాల రవి , కిరణ్ సత్యనారాయణ శ్రీనివాస్ పలు గ్రామ కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు



మాల సంఘం ఆధ్వర్యంలో సన్మానిస్తున్న దృశ్యం

# వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రకృతి యాత్ర

అచ్చంపేట: అమృత్ తెలంగాణ: నల్లమల్ల అడవి అమ్మవంటిదని, ప్రకృతితో మమేకం కావడంవల్ల అద్భుతమైన రోగ నిరోధక ప్రయోజనాలు లభిస్తాయని అచ్చంపేట వాకర్స్ అసోసియేషన్ ఫౌండర్ చందునాయక్, డిప్యూటీ తాసిల్దార్, ప్రధాన కార్యదర్శి రమేష్ లు అన్నారు. ఆదివారం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మార్నింగ్ వాక్ లో భాగంగా అడవిలో మన్ననూర్ నుండి ఉమామహేశ్వరానికి నిర్వహించిన ట్రెక్కింగ్ ను ఫారెస్ట్ ఎడ్యుకేషన్ పబ్లిక్, టూరిజం అధికారి శ్వేత ప్రారంభించారు. ట్రెక్కింగ్ వెళ్లే క్రమంలో పాటించాల్సిన నిబంధనలను వివరించారు. చందునాయక్, రమేష్ లు మాట్లాడుతూ అడవితో స్నేహితులతో కలిసి నడవడం ఒక ఆధ్యాత్మిక ప్రకృతి ప్రయాణంగా నిలిచిందని, మార్గమధ్యంలో పులి, చిరుతపులి అడుగులు, దారి వెంట అనేక పక్షులు కనిపించాయని అన్నారు. నడిచే క్రమంలో పకృతి ఆస్వాదిస్తూ అడుగులు వేసినట్లు తెలిపారు. అటవీ శాఖ అధికారుల అనుమతి, పర్యవేక్షణలో ట్రెక్కింగ్ యాత్ర సాగిందన్నారు. ప్రకృతిని ప్రేమించాలి, కాపాడాలి అనే స్పష్టమైన సందేశాన్ని ఈ యాత్ర తీసుకువచ్చిందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం కోసం వాకింగ్, యోగ, ధ్యానంపై దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో రఘునందన్, హెచ్ఎం బిచ్చునాయక్, రిటైర్డ్ జిహెచ్ఎం నర్సోజి, రిటైర్డ్ జిల్లా మలేరియా అధికారి అశోక్ ప్రసాద్, నిరంజన్, రాములు, భాస్కర్, ఖదీర్, ఖాదర్, జమీర్, కాశిలింగం, ప్రమోద్, లక్ష్మీకాంత్, సాయిరాం, హరికృష్ణ, రమేష్, స్వామి, మాధవాచారి, పుల్లయ్య, నరసింహ, శివశంకర్, హరి, శ్రీకాంత్, లక్ష్మణ్, హన్మ, ఖదీర్, ప్రకాష్, మల్లేష్, సాదిక్, సత్యం, క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి సీతక్కాను ఆహ్వాన పత్రికను అందజేసిన మాజీ ఎంపీ సోయం బాపూరావు

**ప్రమాణ స్వీకార కార్యక్రమనికి రానున్నట్లు తెలిపిన మంత్రి సీతక్క**



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్ పట్టణంలోని ఎస్టియు భవన్ లో ఈనెల 27వ తేదీన మాజీ ఎంపీ సోయం బాపూరావు రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. దింతో కార్యక్రమనికి రావాలని మంత్రి సీతక్కను మంత్రి కార్యాలయంలో ఆహ్వాన పత్రికను అందజేయ్యగా, మంత్రి సీతక్క మాజీ ఎంపీ సోయం బాపూరావు శాలువాతో సన్మానించి పూల బొకేను అందజేశారు. కాగా మంత్రి సీతక్క గారు కార్యక్రమానికి వస్తున్నట్లు తెలిపారని మాజీ ఎంపీ సోయం బాపూరావు తెలిపారు. మాజీ ఎంపీ వెంట మాజీ ఎమ్మెలే ఆత్రం సక్కు కరీం నగర్ గ్రంథాలయ చేర్మెన్ సత్తు మల్లేష్ అక్కేపెల్లి లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

# ఉపాధ్యాయులకు పీఆర్టీయూ సంఘం ఒక వరం

నవాబు పేట :అమృత్ తెలంగాణ: పీఆర్టీయు తెలంగాణ సంఘంలో సభ్యత్వం ఒక వరం అని, సంఘం బలంగా ఉంటే ఉపాధ్యాయుల సమస్యలు ఏదైనా సాధించవచ్చు విద్యా వ్యవస్థ పటిష్టంగా ఉంటుంది పీఆర్టీయు తెలంగాణ సంఘం మండల అధ్యక్షుడు యాదయ్య అన్నారు. శనివారం నవాబ్ పేట్ మండలంలోని కొల్లూరు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న ఉపాధ్యాయులతో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈనెల చివరిలోపు ఉపాధ్యాయుల జీపీఎఫ్ పార్ట్ ఫైనల్ అకౌంట్లో క్రెడిట్ అవుతాయని తెలిపారు. ఉపాధ్యాయుల పిఆర్సి కోసం ప్రత్యేక కార్యచరణ సంఘం చేపడుతుందని తెలియజేశారు. పెండింగ్లో ఉన్న బిల్లులన్నీ అకౌంట్లో జమ చేసే బాధ్యతను సంఘం తీసుకుంటుందని తెలియజేశారు. ఉపాధ్యాయుల ప్రధాన సమస్య అయిన కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా సిపిఎస్ రద్దు చేసేంతవరకు సంఘం ముందుండి పోరాడుతుందని తెలియజేశారు. ఆగస్టు చివరి వరకు హెల్త్ కార్డులు వచ్చే విధంగా సంఘం ప్రయత్నం చేస్తుందని అన్నారు.



ఈ సందర్భంగా పలు సమస్యలను ఉపాధ్యాయులు లేవనెత్తితే వాటికి సమాధానాలు ఇచ్చారు. ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున సంఘంలో సంఘ సభ్యత్వాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ గౌడ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కృష్ణ సాగర్, శ్రీనివాస్ రెడ్డి, రామచంద్రయ్య రాష్ట్ర కార్యదర్శి ఓం ప్రకాష్ పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన ఎరువులను అందించాలి: ఎమ్మెల్యే

తిమ్మాజిపేట :అమృత్ తెలంగాణ: రైతులకు అన్ని రకాల సేంద్రియ ఎరువులు పురుగుల మందులు నాణ్యమైనవి అందించాలని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. ఆదివారం తిమ్మాజిపేట మండల కేంద్రంలో మన గ్రోమోర్ సెంటర్ ను ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పూజా నిర్వహించి కొనుగోలు ప్రారంభించారు. సేంద్రియ ఎరువులు పురుగుల మందులు అన్ని రకాల ఎరువులు అన్ని రకాల పనిముట్లు రైతులకు అందుబాటులో ఉన్నాయని త్వరలో డ్రోన్ స్ప్రేయర్స్ రానున్నట్లు మన గ్రోమోర్ ఏరియా మేనేజర్ జె వివిఎస్ ప్రసాద్ ఎమ్మెల్యేకు వివరించారు. ఈ కార్యక్రమంలో విండో ఉపాధ్యక్షులు రాందేవ్ రెడ్డి పార్టీ మండల అధ్యక్షులు వెంకట్ రామ్ రెడ్డి నాయకులు మల్లయ్య గౌడ్, దేవస్వామి, ముబారక్, రావుఫ్, భాస్కర్, రెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దామోదర్ రెడ్డి, మాధవ్, నాగసాయిలు, సురేందర్, తదితరులు వున్నారు.



# స్థానిక సంస్థల పైనే గ్రామాల్లో చర్చ

తంగళ్ళపల్లి :అమృత్ తెలంగాణ: రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఇక గ్రామాల్లో వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికలపై దృష్టి పెట్టారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై గ్రామాల్లో జోరుగా చర్చ సాగుతోంది. ఏ పార్టీ నాయకుల నోట విన్నా, రిజర్వేషన్లు ఎలా ఉండబోతున్నాయనే అంశంపైనే మాట వినిపిస్తుంది. రిజర్వేషన్లు మారుతాయా లేదా పాత వాటినే కొనసాగిస్తారా అనేది గ్రామాల్లో చర్చ జరుగుతుంది. స్థానిక సంస్థలో పోటీ చేసేందుకు సిద్ధమవుతున్న నాయకుల్లో గుబులు రేపుతున్న ప్రశ్నలు. జిల్లాలోని ఏ గ్రామంలో చూసినా వీటి గురించే చర్చ జరుగుతుంది. ఎవరికి వారే అంచనాలు వేసుకుంటున్నారు. మరోవైపు బీసీ రిజర్వేషన్ 42% పెంచుతున్నట్లు అసెంబ్లీలో తీర్మానం చేపట్టి ఇప్పటికే గవర్నర్కు ఆమోదం కోసం పంపించినట్లు అధికార పార్టీ వర్గాల సమాచారం.ఇప్పటికే స్థానిక సంస్థలకు పోటీ చేసేందుకు సిద్ధమవుతున్న నాయకులల్లో భయం పట్టుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనని ఆలోచనలో పడ్డారు. కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు ఇతర పార్టీ నాయకులు కూడా రిజర్వేషన్లు ఎలా ఉండబోతున్నాయని చర్చించుకుంటున్నారు. ఎవరికివారు అంచనాలు వేసుకుంటున్నారు. పాత రిజర్వేషన్ల ప్రకారమే వస్తే స్వయంగా, కొత్తగా మారితే మరొకరు ఉండాలని ఆలోచనలు కూడా నాయకులు చర్చలు సాగిస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఐదేండ్లు రిజర్వేషన్లు ఉంటాయని ప్రకటించడంతో గ్రామాల్లో గతంలో హడావుడి చేసిన నాయకులు ప్రభుత్వం స్పష్టత వచ్చినప్పుడు ఆలోచనలు చేద్దామంటున్నారు. బీసీ రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ ఎన్నికలు ఇచ్చిన హామీ అమలు చేస్తుందా అమలు చేస్తే, ఎలాంటి మార్పులు చోటు చేసుకుంటాయనే ప్రశ్నలు ఉద్భవిస్తున్నాయి. బీసీ రిజర్వేషన్లు పెంచాలంటే తప్పనిసరిగా బీసీ గణన చేస్తే గానీ స్పష్టత రాదని అప్పటి వరకు రిజర్వేషన్లు పెంచే అవకాశం ఉండకపోవచ్చని వాదన కూడా వినిపిస్తుంది.



స్థానిక సంస్థల చర్చలే ప్రధాన అంశం

జిల్లాలోని ఏ గ్రామంలో చూసినా ఇప్పుడు ఆయా పార్టీల నాయకుల్లో మా పార్టీలో మా వర్గం నుంచి పలాన వ్యక్తి సర్పంచ్ అభ్యర్థి,పలాన వ్యక్తి ఎంపీటీసీ అభ్యర్థి అన్న మాటలు విని పిస్తున్నాయి. రియల్ ఎస్టేట్ వ్యా పారం మందగించడంతో నాయకులు, కార్యకర్తలు అంతా ఖాళీగానే ఉన్నారు. వీరంతా ఇప్పుడు స్థానిక సంస్థలు ఎన్నికలు ఎప్పుడు వస్తాయి, వస్తే ఎలా వివరించాలనే ఆలోచనలో పడ్డారు. ఎప్పుడైనా స్థానిక నగారం మోగే అవకాశం ఉండటంతో ఇప్పటినుంచి వారు సన్నద్ధమ వుతున్నారు. అంతేకాదు రిజర్వేషన్ల ప్రకారం కూడా జనరల్ అయితే ఒకరు ఎస్సీ, బీసీ అయితే వారి పార్టీలోని ఆయా కులాలకు చెందిన వారు ఉంటారని అంచనాలకు వస్తున్నారు. సోషల్ మీడియాలో రోజుకో రకంగా వస్తున్నా వార్తలతో మరింత చర్చ సాగుతుంది. ఈ క్రమంలో ప్రభుత్వం నుంచి స్పష్టమైన ప్రకటన వచ్చేవరకూ ఎదురు చూడాల్సిందేనని పలువురు చర్చించుకుంటున్నారు.

# 22 నుంచి కేవీపీఎస్ రాష్ట్ర శిక్షణా తరగతులు



భువనగిరి : అమృత్ తెలంగాణ: ఈనెల 22, 23, 24 తేదీలలో సూర్యపేటలో నిర్వహించే కెవిపిఎస్ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి అన్నం పట్ల కృష్ణ విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆయన నవతెలంగాణ తో మాట్లాడారు. ఆత్మగౌరవం సమానత్వం కుల నిర్మూలన అనే లక్ష్యాల సాధన కోసం ఒక చారిత్రక అవసరంగా ఈ సంఘం ఏర్పడి 27 ఏళ్ల సామాజిక ఉద్యమ ప్రస్థానంలో అనేక సమరశీల పోరాటాలు కెవిపిఎస్ నిర్వహించిదన్నారు. దళిత గిరిజనుల జనాభా దామాషా ప్రకారం నిధుల కేటాయింపు చట్టం చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం కోసం రాష్ట్రంలో 102 సామాజిక ప్రజాసంఘాలను ఐక్యం చేసి విశాల ఐక్య ఉద్యమం నిర్వహించి ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని సాధించడం జరిగిందన్నారు. కుల వివక్ష అంటరానితనం పై వేలాదిమంది కార్యకర్తలను వందలాది గ్రామాల్లో సర్వేలు నిర్వహించామన్నారు. సుమారు 128 రకాల కుల వివక్ష రూపాలను గుర్తించి వాటిని రూపు మాపడానికి ప్రత్యేక కమిషన్ వేయాలని సుదీర్ఘ ఉద్యమం నిర్వహించి ఎస్సీ ఎస్టీ కమిషన్ చట్టాన్ని సాధించిందన్నారు. సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థుల విద్యా వసతులు మెరుగుపరచడానికి మెస్ కాస్మెటిక్ చార్జీలు పెంచాలని ప్రతి ఏడాది సంక్షేమ హాస్టల్ల యాత్ర నిర్వహించి విద్యార్థుల సమస్యలు వెలికి తీసి అధికార దృష్టికి తీసుకువెళ్లి మిస్ చార్జీలు పెంచడం జరిగిందన్నారు. దళితులకు ఉచిత విద్యుత్తు, కులాంతర వివాహితుల ప్రోత్సాహకం పెంచడం, దళితులకు స్మశాన వాటిక స్థలము, ఇలా అనేక దశల వారి పోరాటాలు నిర్వహించి చట్టాలు తీసుకురావడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అనేక కుల దురంకార హత్యలు నేటికీ జరుగుతుండడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు కులాంతర వివాహితులకు ప్రత్యేక రక్షణ చట్టం తెస్తామని మోసం చేసిందన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దేశవ్యాప్తంగా దళితులపై హత్యలు అత్యాచారాలు దాడులు చేయిస్తూ రిజర్వేషన్ తొలగించే ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రభుత్వ రంగాలను ప్రైవేట్ పరం చేస్తూ రోజుకో పేజీ చొప్పున రాజ్యాంగాన్ని అంతం చేసే ప్రయత్నంలో భాగంగా పరిపాలన కొనసాగిస్తా ఉందన్నారు. దేశంలో రాష్ట్రంలో సామాజిక ఆర్థిక దాడుల కు గురవుతున్న దళితులకు అండగా ఉంటూ కెవిపిఎస్ నిరంతరం పోరాడుతుందన్నారు. రాబోయే కాలంలో సంఘం నిర్వహించే అనేక పోరాటాలలో మేధావులు, ప్రజలు భాగస్వాములు కావాలని కృష్ణ విజ్ఞప్తి చేశారు.

# ఇదేం భాష..వినలేక చస్తున్నాం

అమృత్ తెలంగాణ: గంజాయి బ్యాచ్ హౌలే గాడు పంది దొంగ లంగ..నీ బొంద ఏం చేస్తావ్ బే ఛీ వినడానికే అసహ్యంగా ఉన్నాయి. వాటిని రాయాలంటే అక్షరాలూ సిగ్గుపడుతున్నాయి. కానీ విషయం చెప్పడానికి తప్పట్లేదు. ఇన్నాళ్లు ఈ తరహా పిచ్చి కూతలు పొరుగురాష్ట్రంలోనే ఉండేవి. ఇప్పుడు తెలంగాణలోనూ వినిపిస్తున్నాయి. ఈ కూతలు కూస్తున్నవారంతా ఎవరో చిల్లర వ్యక్తులు కాదు. రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాల్సిన రాజకీయ నాయకులు. కీలక బాధ్యతల్లో ఉన్న అధికారపార్టీ నాయకులు, పదేండ్లు మంత్రుల హోదాలో ఉండి, ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్న నాయకులు, కేంద్రమంత్రుల హోదాలో ఉండి అవాకులు, చెవాకులు పేలుతూ, మతం పేరుతో జనాన్ని ఎలా విడగొడదామా అని స్కెచ్ వేసి, నోటికి పనిచేప్పే నాయకులు. రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యం కాకపోతే ఇలాంటి వ్యక్తులు మనకు పాలకులుగా మారారని బాధపడాలో, కలికాలం అని సరిపెట్టుకోవాలో, మారతార్లే అని సర్దుకుపోవాలో అర్థంకాని పరిస్థితి. ఈ కూతలు కూసే నేతలెవరికీ జనం ఏమనుకుంటారో అనే విజ్ఞత లేదు. వాడు తిట్టాడు కాబట్టి నేనూ తిట్టా అని సమర్థించుకోవడమే ముఖ్యం. తమ వ్యాఖ్యల్ని ఇండ్లలో టీవీలు చూసే చిన్న పిల్లలు, సెల్ఫోన్లలో యూట్యూబ్ చూసే విద్యార్థినీ, విద్యార్థులు, మహిళలు, యువతీ, యువకులు వింటారనీ, చూస్తారనే సోయి కూడా లేదు. ఈ నేతలు భావి తరాలకు ఏం నేర్పిస్తున్నారు? రాజకీయ మంటే ఇలానే మాట్లాడాలి అని శిక్షణ ఇస్తున్నారా? ఇప్పటికే రాజకీయ నాయకుల నోటికి భయపడి, వాళ్ళ భాష విని జుగుప్స కలుగుతుంది. నాయకులు అనగానే తామేదో దివి నుంచి భువికి దిగివచ్చిన దేవదూతలుగా భావించుకుంటూ, చుట్టూ బౌన్సర్లు, వెనుక ఓ 30 కార్లు ఉంటేనే జనం గుర్తిస్తారనే భ్రమలో ఈ పిచ్చి నేతలు ఉన్నట్టున్నారు. గతంలో మీడియా ఇంత విస్తరించి లేదు




కాబట్టి, రాజకీయ నాయకులు ఎక్కడన్నా 'అన్ పార్లమెంట్' పదం వాడితే, స్వీయ నియంత్రణలో భాగంగా విలేకరులు ఆ మాటల్ని కట్ చేసి వార్తలు రాసేవాళ్లు. ఇప్పుడు మీడియా విస్తృతి పెరిగింది. సోషల్ మీడియా రాజ్యమే లుతుంది. లైవ్ టెలికాస్ట్లు వచ్చేశాయి. మనం ఏం మాట్లాడితే అవి అప్పటికప్పుడు జనంలోకి వెళ్లిపోతు న్నాయి. అలాంటప్పుడు పెద్ద హోదాల్లో ఉన్న రాజకీయ నాయకులు ఎంత హుందాగా ఉండాలి. ఇవన్నీ సదరు నేతలకు తెలియనివేం కావు. ఎవరికి వాళ్ళు 'మాకు తప్పట్లేదు' అని సమర్థించు కుంటూ కొనసాగిస్తున్నారు. 'యథారాజా..తథా ప్రజ' రాజు ఎలా ఉంటే, ప్రజలు కూడా అలాగే ఉంటారని అర్థం. కానీ ప్రజాస్వామ్యంలో ప్రజలు దీనికి పూర్తి భిన్నం. రాజరికాలు లేకున్నా, పాలించే నేతల పిచ్చి చేష్టలు, వ్యాఖ్యల్ని ఓపిగ్గా భరిస్తున్నారు.

# వెంకట్ రెడ్డికి నివాళులు అర్పించిన బుసిరెడ్డి పాండన్న

పెద్దవూర : నల్గొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గం, నిడమనూరు మండలం శాఖా పురం గ్రామానికి చెందిన పల్ రెడ్డి వెంకటరెడ్డి మృతి చెందారు. ఆదివారం బుసిరెడ్డి పౌండేషన్ ఛైర్మెన్ బుసిరెడ్డి పాండన్న వెంకట్ రెడ్డి పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి,చామల యాదగిరి రెడ్డి,రఘునాధ్ రెడ్డి, చామల జయంత్ రెడ్డి, బుసిరెడ్డి మట్టారెడ్డి, కోడుమూరు వెంకటరెడ్డి, వంగాల భాస్కర్ రెడ్డి, కున్



రెడ్డి సంతోష్ రెడ్డి, గజ్జల నాగార్జున రెడ్డి, పోలోజు రమేష్ చారి, షేక్ అబ్దుల్ కరీం, శాఖా పురం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


# తల్లైనా తగ్గేదేలేదు.. ..



కన్నడ బ్యూటీ ప్రణీత అందం..అభినయం చూసి టాలీవుడ్ లో పెద్ద హీరోయిన్ అవుతుందని భావించారంతా. ఆ తరహాలో కొన్ని సినిమాలు చేసింది. స్టార్ హీరోలతో తెరను పంచుకోవడంతో ఆరోజు కాకపోతే తర్వాతైనా పెద్ద స్టార్ కాకుండాపోతుందా? అని ఓ సెక్షన్ ఆడియన్స్ విశ్వసించారు. కానీ అది జరగలేదు. 'బావ' సినిమాతో లాంచ్ అయిన బ్యూటీ అటుపై ఆరేడు సినిమాలు చేసి టాలీవుడ్ నుంచి నిష్క్రమించాల్సి వచ్చింది. ఎక్కడ నుంచైతే వచ్చిందో మళ్లీ అక్కడికే తిరోగమనం చెందాల్సి వచ్చింది. మధ్యలో బాలీవుడ్..కోలీవుడ్ లో కొన్ని సినిమాలు చేసింది. కానీ మాతృభాషలో దక్కిన గుర్తింపు ఇంకె భాషలో దక్కలేదు. ఈ క్రమంలో వ్యాపార వేత్త నితిన్ రాజు తో ప్రేమలో పడింది. కొన్నాళ్ల పాటు ప్రేమ అటుపై పెళ్లి సంగతి తెలిసిందే. ఇటీవలే ఓ బిడ్డకి జన్మనిచ్చింది. ఈ నేపథ్యంలో ప్రణీత సినిమా కెరీర్ ముగిసినట్లే అని అంతా భావించారు. పెళ్లైంది. ..పిల్లకి తల్లైంది ఇక కుటుంబ జీవితానికే అంకితమవుతుందని భావించారు. కానీ అమ్మడు మ్యాకప్ వేసుకోవడం లో వెనుకడుగు వేయలేదు. పెళ్లి చేసుకున్నా సినిమాల్లో కొనసాగింది. భర్తని ఒప్పించి తనకిష్టమైన రంగం వైపు రాణించాలనే కొర్కెను నెరవేర్చుకుంటుంది. మరోవైపు సోషల్ మీడియా వేదికగా సెగలు తగ్గలేదు. ఎప్పటికప్పుడు ఇన్ స్టా వేదికగా హాట్ ఫోటోలతో వెడెక్కిస్తూనే ఉంది. తల్లి అయింది కాబట్టి ఈసారైనా ఆ వేగం తగ్గుతుందని అంతా భావించారు. కానీ తగ్గేదేలే అంటూ దూసు కుపోతుందని తాజా ఫోటో చూస్తే అర్థమవుతుంది. బీచ్ లో బికినీలో దిగిన ఓ ఫోటో ఒకటిప్పుడు నెట్టింట వైరల్ గా మారింది. బ్లాక్ కలర్ హాట్ బికినీ లో అలా వాక్ చేసుకుంటో వస్తోన్న వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.

# తమన్నా ఇదే కరెక్ట్ రూట్ అనుకుంటే మాత్రం..!


సౌత్ లో అలాంటి క్రేజ్ సంపాదించుకున్న అతి తక్కువ భామల్లో మిల్కీ బ్యూటీ తమన్నా కూడా ఉంటుంది. రెండు దశాబ్దాల నుంచి కథానాయికగా రాణించడం అన్నది చాలా పెద్ద టాస్క్. సౌత్ లో అలాంటి క్రేజ్ సంపాదించుకున్న అతి తక్కువ భామల్లో మిల్కీ బ్యూటీ తమన్నా కూడా ఉంటుంది. శ్రీ సినిమాతో మొదలైన ఆమె కెరీర్ ఇప్పటికీ తన పాత్రలతో అలరిస్తుంది. సినిమా పట్ల తమన్నాకి ఉన్న ప్యాషన్, అంకిత భావమే ఆమెను ఇక్కడిదాకా తీసుకొచ్చిందని చెప్పొచ్చు. ఒకప్పుడు స్టార్స్ అందరితో కలిసి నటించిన తమన్నా ఇప్పుడు సెలెక్టెడ్ సినిమాలు చేస్తుంది. బాలీవుడ్ లో వెబ్ సీరీస్ లతో కూడా అలరిస్తున్న అమ్మడు సౌత్ లో మాత్రం తన మార్క్ చాటే సినిమాలను ఎంపిక చేసుకుంటుంది. లేటెస్ట్ గా తమన్నా ఓదెల 2 సినిమాలో నటించింది. అశోక్ తేజ డైరెక్ట్ చేసిన ఈ సినిమాకు సంపత్ నంది అన్నీ తానై నడిపించాడు. ఓదెల కమర్షియల్ ఫ్యాక్టర్స్ ని పక్కన పెడితే తమన్నా చేసిన ఈ అటెంప్ట్ కి ఆడియన్స్ ఇంప్రెస్ అవుతున్నారు. అంతేకాదు తమన్నా ఈ రూట్ లోనే వెళ్తే బెటర్ అని భావిస్తున్నారు. ఓదెల 2 కథ ఇదివరకు చాలా సినిమాల కథలను పోలి ఉ ఒదన్న టాక్ ఉన్నా తమన్నా ఇలానే ఫిమేల్ సెంట్రిక్ కథలతో ఆడియన్స్ ని మెస్మరైజ్ చేసే పాత్రలు చేస్తే బాగుంటుందని అనుకుంటున్నారు. తమన్నాలో ఉన్న అసలు నటి ఇలాంటి సినిమాలు చేసినప్పుడు మాత్రమే బయటకు వస్తుంది. ఐతే ఓదెల 2 సినిమా చేస్తున్న టైం లో తమన్నా కూడా ఇక మీదట లేడీ ఓరియెంటెడ్ సినిమాలే అది కూడా కాస్త డిఫరెంట్ గా ఉండేలా ప్లాన్ చేయాలని అనుకున్నదట. ఓదెల 2 అటెంప్ట్ కి తమన్నా వరకు మంచి మార్కులే పడ్డాయి. ఐతే నెక్స్ట్ సినిమాల్లో కథా బలం కూడా బాగుండే సినిమాలు చేస్తే తను పెట్టే ఎఫర్ట్ కి మించిన రిజల్ట్ వచ్చే ఛాన్స్ ఉంటుంది.



ఐతే ఇన్నేళ్ల కెరీర్ లో ఇప్పటికీ తమన్నాని లీడ్ రోల్ లో పెట్టి సినిమాలు చేస్తున్నారు

# స్టార్ హీరో డాటర్.. స్టన్ అయ్యేలా


బాలీవుడ్ సినిమా ప్రపంచంలో ఇటీవల కాలంలో స్టార్ హీరోలకు సంబంధించిన ఫ్యామిలీ మెంబర్స్ సినిమాల్లోకి కాస్త ఎక్కువగానే ఎంట్రీ ఇస్తున్నారు. ముఖ్యంగా స్టార్ డాటర్స్ అయితే నేటితరం గ్లామర్ హీరోయిన్స్ కి ఏ మాత్రం తక్కువ కాకుండా అడుగుపెడుతూ ఉండడం విశేషం. ఇక గత కొంత కాలంగా సైఫ్ అలీ ఖాన్ కూతురు కూడా గ్లామరస్ హీరోయిన్ గా తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపును అందుకునే విధంగా ప్రయత్నాలు చేస్తోంది. ఈ బ్యూటీ సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్న ఫోటోలకు కూడా మంచి రెస్పాన్స్ వస్తోంది. ఎలాంటి ఫోటోలు పోస్ట్ చేసిన కూడా నిమిషాల్లో వైరల్ అవ్వాల్సిందే. సారా అలీ ఖాన్ ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీ లో చాలా బిజీగా ఉన్న హీరోయిన్స్ లలో ఒకరు. మొదట బద్రీనాథ్ సినిమాతో వెండితెరకు పరిచయమైన ఈ బ్యూటీ ఆ తర్వాత సక్సెస్ ఫెయిల్యూర్స్ తో సంబంధం లేకుండా నేటి తరం యువ హీరోలతో అవకాశాలు అందుకుంటోంది. ఇక అప్పుడప్పుడు బికినీ అందాలతో కూడా షాక్ ఇస్తోంది. సోషల్ మీడియాలో కూడా ఈ బ్యూటీకి ఈ మధ్యకాలంలో ఫ్యాన్ ఫ్లవర్స్ ఒక్కసారిగా పెరిగి పోయారు. ఆమె పోస్ట్ చేస్తున్న ఫోటోలు చూస్తే ఎవరికైనా సరే దిమ్మతిరగాల్సిందే. రీసెంట్ గా మోకాళ్ళ మీద కూర్చుని ఉన్న ఒక ఫోటోలో చాలా స్టైలిష్ గా కనిపించింది. సారా గతంలో ఎప్పుడూ లేని విధంగా దర్శనమివ్వడంతో పాటు



పాటు ఒక అర్థవంతమైన క్యాప్షన్ కూడా ఇచ్చింది. నేను నా మోకాళ్ళమీద లేను.. కానీ ప్రస్తుతం డైమండ్స్ దొరుకుతున్నాయి అంటూ వివరణ ఇచ్చింది.




# జిల్లనిపించిన గురు బ్యూటీ



విక్టరీ వెంకటేష్ నటించిన గురు చిత్రంతో తెలుగు వారికి పరిచయమైంది రితికా సింగ్. పాత్ర స్వభావానికి తగ్గట్టు రితిక మాస్ అప్పీల్ రఫ్ నేచుర్ ఆ మూవీకి పెద్ద ప్లస్ అయ్యాయి. నటిగా మంచి మార్కులే వేసారు క్రిటిక్స్. కానీ ఎందుకనో రితిక తెలుగు సినీపరిశ్రమలో క్లిక్ కాలేదు. ప్రస్తుతానికి తమిళంలోనే అడపాదడపా నటిస్తోంది. ఏడాది కాలంగా ఆశించినంత పెద్ద అవకాశాల్ని అయితే అందుకోలేదు. అయితే ఇతర నాయికలకు ధీటుగా సోషల్ మీడియాలో కొన్ని టీజింగ్ వీడియోలు ఫోటోలను షేర్ చేస్తూ అభిమానుల్ని ఆటపట్టిస్తోంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com